# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
గురువారం | 15 ఆగస్టు 2024 | పేజీలు 8




కుడికుంట చెరువులో అక్రమ నిర్మాణం.. హైకోర్టు ఉత్తర్వులు పాటించాలని హైడ్రా కమిషనర్ హెచ్చరిక..

# కుత్బుల్లాపూర్‌లో..! 'హైడ్రా' పంజా..!

- అక్రమార్కుల గుండెల్లో గుబులు..!
- హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఐపీఎస్ చెరువులు ప్రభుత్వ భూముల కబ్జాలు పరిశీలన..
- ప్రగతినగర్ ఎర్రకుంట..!డి.పోచంపల్లి కుడికుంట..! మల్లంపేట్ కత్వ చెరువు కబ్జాల పరిశీలన..
- నిజాంపేట్ స్ప్రింగ్ విల్లా కాలనీ, విజయలక్ష్మి కన్‌స్ట్రక్షన్ ఆక్రమణలపై హైడ్రా పరిశీలన..

- దుండిగల్, నిజాంపేట్, ప్రగతి నగర్, మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌లో కబ్జాలు పరిశీలించిన హైడ్రా..
- ప్రగతి నగర్ సర్వే నెంబర్ 134 ఎర్రకుంట కబ్జాలను ముందుగా పరిశీలించిన కమిషనర్ రంగనాథ్..
- నిజాంపేట్ స్ప్రింగ్ విల్లా కాలనీలో ప్రభుత్వ భూమిలో ఖరీదైన విల్లాలు పరిశీలన..
- మల్లంపేట్ "లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్"లో కత్వ చెరువు కబ్జాలను పరిశీలించిన రంగనాథ్..
- బిల్డర్ విజయలక్ష్మి కబ్జాలకు సిద్దంగా ఉంచిన మెటీరియల్ తొలగించాలని రంగనాథ్ ఆదేశం..
- ఒక్క బిల్డర్‌పైన మాత్రమే కాదు..! ప్రభుత్వ స్థలంలో నిర్మాణ పనులు చేపట్టే వారిపైన కేసుల నమోదు..
- కుడికుంట లేక్ఐడి నెం.2834 చెరువు కబ్జాపై, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు..
- హైకోర్టు పరిధిలో ఉండగా పనులు చేయకుండా నిలిపి వేయాలని బిల్డర్‌కి హెచ్చరికలు..
- రెవెన్యూ, ఇరిగేషన్ సహకారం లేకుండా..! భారీ అపార్ట్‌మెంట్ నిర్మాణం సాధ్యమేనా..?
- బీజేపీ నేత ఆకుల సతీష్ ఫిర్యాదులు, వార్తా పత్రికల కథనాలతో హైడ్రా టీమ్ క్షేత్రస్థాయి పరిశీలన..



-2లో



మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాలపై "హైడ్రా" కమిషనర్ ఏవి రంగనాథ్ ఐపీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు.. ప్రగతి నగర్ ఎర్రకుంట చెరువు, నిజాంపేట్ స్ప్రింగ్ విల్లా కాలనీలో ప్రభుత్వ భూమి ఆక్రమణతో విల్లాల నిర్మాణం.. మల్లంపేట్ కత్వ చెరువులో ఖరీదైన విల్లాల నిర్మాణం.. హెచ్ఎండిఏ అనుమతులతో ప్రభుత్వ భూమి ఆక్రమించి విల్లాల నిర్మాణంలో రెవెన్యూ అధికారుల సహకారం ఉందని స్థానిక బీజేపీ నాయకులు, హైడ్రా కమిషనర్‌కి ఫిర్యాదు.. హైకోర్టు ఆర్డర్ ఉందని తమను తహశీల్దార్ బుకాయించారని బీజేపీ నేత ఆరోపణపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. దుండిగల్ మండలం డి.పోచంపల్లిలో కుడికుంట కబ్జాలో హైకోర్టు ఆదేశాలను ధిక్కరించి నిర్మాణ పనులను నిలిపివేయాలని ఆదేశాలు.. పనులు చేపడితే చర్యలు తప్పవని కుడికుంట బిల్డర్‌కి హెచ్చరిక..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 14:

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

### చీఫ్ సెక్రటరీ శాంత కుమారి



- జిల్లా కలెక్టర్లకు చీఫ్ సెక్రటరీ శాంత కుమారి ఆదేశాలు జారీ..
- పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలి
- వీధి కుక్కలు, కోతుల నియంత్రణకు తగు చర్యలు
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్..

-3లో

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాసెసింగ్‌పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్..

- ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాసెసింగ్‌పై దృష్టి సారించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా...
- రెవిన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ మరియు పంచాయితీ అధికారులతో సమావేశం
- మొబైల్ ఫోన్ ద్వారా ఆన్లైన్ లో పొందుపరచడానికి సన్నాహాలు

-3లో



# కుత్బుల్లాపూర్‌లో..!'హైడ్రా' పంజా..!



బాచుపల్లి ఎర్రకుంట చెరువులో హైడ్రా టీమ్‌తో మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్, ఆకుల సతీష్, ఎంబరి ఆంజనేయులు,



నిజాంపేట్ స్ప్రింగ్ విల్లా కాలనీలో ప్రభుత్వ భూమిలో అక్రమ విల్లాలు..

## 'హైడ్రా' కమిషనర్‌తో..పార్టీలకు అతీతంగా ఫిర్యాదుల వెల్లువ..!

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి అధికార,విపక్ష పార్టీనేతలు పర్యటించారు.. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్‌తో పాటు, బీజేపీ నేతలు నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్, మల్లంపేట్ బీజేపీ నాయకుడు ఎంబరి ఆంజనేయులు, మల్లంపేట్ 22 వార్డు బీఆర్ఎస్ నేత షామీర్‌పేట్ హనుమంతరావు, ఎర్రకుంట చెరువును సందర్శించారు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి పార్టీలకు అతీతంగా ఫిర్యాదులు రావడం గమనార్హం.. రెవెన్యూ ఇరిగేషన్‌లో కొందరు తప్పుడు అధికారులు, ప్రశ్నించిన వారిని తప్పుదోవ పట్టించే విధంగా సమాధానం ఇస్తూ వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. చెరువులు, ప్రభుత్వ భూములపై నిఘా పెంచాలని, బీజేపీ నేత ఆకుల సతీష్ హైడ్రా కమిషనర్‌ని కోరారు..

- మొదటి పేజీ తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్, బాచుపల్లి మండలాల్లోని చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాలను..! హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఐపీఎస్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. ముందుగా బాచుపల్లి మండలం ప్రగతి నగర్ సర్వే నెంబర్ 134 ఎర్రకుంట చెరువు ఆక్రమణలను సంబంధిత అధికారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ విస్తృతంగా పర్యటించారు.. అనంతరం నిజాంపేట్ స్ప్రింగ్ విల్లా గేటెడ్ కమ్యూనిటీలో ప్రభుత్వ భూమి ఆక్రమణతో పలు విల్లాలు నిర్మించారన్న ఫిర్యాదులతో హైడ్రా కమిషనర్ కాలనీలో పర్యటించి పరిశీలించి పలు విషయాలపై చర్చించారు.. పూర్తి విచారణ తర్వాతే చర్యలు ఉంటాయని విల్లావాసులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ.. ఈ విల్లాల నిర్మాణాల విషయంలో సంబంధిత అధికారులకు ముడుపులు సమర్పించామని బాధితులు హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు..

## కుడికుంట ఎఫ్‌టిఎల్ బఫర్‌లో అపార్ట్‌మెంట్..

దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామంలోని కుడికుంట లేక్ఐడి నెం.2834 చెరువులో బిల్డర్ అల్లు రామనర్సయ్య నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సందర్శించి పరిశీలించారు.. నిర్మాణం గురించి తెలుసుకున్నారు.. గతంలో తహశీల్దార్ పద్మప్రియ అనుమతుల రద్దుకు, మున్సిపల్ కమిషనర్‌కి ఇచ్చిన లేఖతో..! కమిషనర్ అనుమతులు రద్దు చేసిన విషయాన్ని, సదరు బిల్డర్ హైకోర్టును ఆశ్రయించి, స్టేటస్‌కో తీసుకున్న వివరాలను అడిగి తెలుసుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, పనులు చేపట్టకూడదని హెచ్చరించారు.. పనులు చేపడితే చర్యలు తప్పవని అన్నారు..



మల్లం పేట్ కత్వ చెరువులో విజయలక్ష్మి విల్లాలు పరిశీలన..

## హెచ్ఎండిఏ అనుమతులతో.. ప్రభుత్వ భూమి కబ్జా పరిశీలన..

మల్లంపేట్ సర్వే నెం.170/3, 170/4, 170/5 లో లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ సంస్థ విల్లాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించారు.. 17 విల్లాలకు సర్వే నెం.170/5 పేరుతో హెచ్ఎండిఏ అనుమతులు పొందిన బిల్డర్ విజయలక్ష్మి..! సర్వే నెంబర్ 170/1 ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను హైడ్రా కమిషనర్ పరిశీలించారు.. హైకోర్టు ఆదేశాల పేరుతో తహశీల్దార్ తమను తప్పుదోవ పట్టించారని స్థానిక బీజేపీ నేత ఆంజనేయులు హైడ్రా కమిషనర్‌తో ప్రస్తావించారు.. స్పందించిన కమిషనర్ భవన నిర్మాణ మెటీరియల్ తక్షణమే తొలగించాలని..! ఎవరైనా అడ్డుపడితే క్రిమినల్ కేసులు నమోదు చేయమని రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు రంగనాథ్ సూచించారు..

## కత్వ చెరువులో అక్రమ విల్లాలపై చర్యల ఊసేలేదు..

మల్లంపేట్ "లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్"లో ఆరంభం నుండి అడుగడుగునా అక్రమ నిర్మాణాలే.. గేటెడ్ కమ్యూనిటీ పేరుతో బిల్డర్ విజయలక్ష్మి మోసాలు జిల్లా కలెక్టర్ ఎస్.హరీష్ విచారణలో 2021లోనే 260 అక్రమ విల్లాలు కాగా..! 60 హెచ్ఎండిఏ అనుమతులుగా తేల్చారు.. కత్వ చెరువులో మరో ఏడు విల్లాలు ఉన్నాయని కూల్చివేతలు చేపట్టారని, స్థానికులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్ళారు.. చెరువులో విల్లాలను పరిశీలించిన కమిషనర్ విల్లావాసులతో మాట్లాడారు.. అయితే బిల్డర్ విజయలక్ష్మి విల్లాలు ఉన్నది చెరువు స్థలమని తమకు చెప్పలేదని విల్లా వాసులు తెలిపారు..

## చెరువులు, ప్రభుత్వ భూములు పరిరక్షించండి: మాజీ ఎమ్మెల్యే..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని ఎర్రకుంట చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు. అనంతరం బాచుపల్లి స్ప్రింగ్ వాలి కాలనీలో హైడ్రా కమిషనర్‌తో పర్యటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదేశాల మేరకు చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని కోరారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా కాంగ్రెస్ శ్రేణులు దృష్టి సారించాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విదంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వ్యవహరించకూడదని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు..



దుండిగల్ మండలం డి.పోచంపల్లి కుడికుంట చెరువులో అక్రమ నిర్మాణం వద్ద హైడ్రా కమిషనర్..



మల్లంపేట్‌లో 100 ఫీట్ల రోడ్డును కబ్జాచేశారని హైడ్రా కమిషనర్‌కి చూపిస్తున్న ఆకుల సతీష్..



నిజాంపేట్ స్ప్రింగ్ విల్లా కాలనీలో హైడ్రా కమిషనర్‌తో మాట్లాడుతున్న మహిళ..

## కేరళ సీఎం సహాయ నిధికి డాక్టర్ బొండాడ గ్రూప్ రూ. 25 లక్షల విరాళం



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 14** వాయినాడ్ లో కొండ చరియలు విరిగిపడిన పునరావాసం కోసం కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి కాప్రా డాక్టర్ బొండాడ గ్రూప్ సి ఎం డి బొండాడ రాఘవేంద్రరావు, సీఎం పినరయి విజయన్ కలిసి బుధవారం ఉదయం సీఎం కార్యాలయంలో 25 లక్షల రూపాయలను అందించారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ నుంచి పారిశ్రామికవేత్తలు కేరళ ప్రభుత్వానికి సహకరించినందుకు సీఎం విజయన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## భర్త ఇంటిముందు భార్య బైఠాయింపు



**హైదరాబాద్ పెన్ పవర్:**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కేంద్రంలో భర్త ఇంటి ముందు ఓ భార్య బైఠాయించి న్యాయం చేయాలని నిరసనకు దిగింది. వివరాల్లోకి వెళితే తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామానికి చెందిన శిరీష కు,శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన బొంగొని ప్రవీణ్ కుమార్ తో 2017 మే 19న వివాహం జరిగిందని తెలిపారు. మా దంపతులకు ఆగస్టు 17 2018 న తనుశ్రీ అనే పాప జన్మించిందని పాప జన్మించినప్పటి నుండి తనను పట్టించుకోవడంలేదని అదనపు కట్నం తేవాలని ఇబ్బందులకు గురి చేస్తూ వేరే మహిళతో సహజీవనం చేస్తూ తనను నిర్లక్ష్యం చేస్తూ కాపురానికి తీసుకుపోవడం లేదని ఆవేదన వెలుబుచ్చింది. సంఘటన స్థలానికి చేరుకున్న కేశవపట్నం పోలీసులు శిరీషను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాల్సిందిగా పేర్కొని తీసుకువెళ్లారు.

## పావురాల గూటిలో దూరిని పాము

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం జిల్లా మధిర ఎస్సీ కాలనీలో ఇంటి ఆరు బయట పావురాల గూటిలో పాము దూరి హల్చల్ చేసింది. గూటిలోని పావురాలు అరుస్తూ ఉండడంతో కుటుంబ సభ్యులు పాముని గమనించి ఆర్కే ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు ఆర్కే ఫౌండేషన్ స్నేక్ క్యాచర్ రామకృష్ణ పామును పట్టుకుని ఊరి బయట వదిలి వేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. పామురెండు పావురాలను కాటు వేయడంతో రెండు మృతి చెందాయి.

# హైకోర్టు స్టే ఉన్నప్పటికీ చెరువులో స్మశాన వాటిక నిర్మాణం..

## చోద్యం చూస్తున్న అధికారులు





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 14** దమ్మాయిగూడ నాసిమ్ చెరువు బఫర్ జోన్ సర్వేనెంబర్ 473/2 లో హైకోర్టు స్టే ఉన్న స్మశాన వాటిక నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. చెరువు ప్రాంగణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రూ. 30 లక్షల వ్యయంతో చేపట్టిన స్మశాన వాటిక నిర్మాణ పనులపై పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గౌతమ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధిక గుప్తా, కీసర రెవెన్యూ డివిజన్ అధికారి వెంకట ఉపేందర్ రెడ్డి, కీసర తహసిల్దార్ అశోక్ కుమార్, నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాస్, ఏఈ ప్రశాంత్, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణిలకు పలువురు ఫిర్యాదు చేశారు. నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఆగస్టు 2వ తేదీన స్టే మంజూరు చేసింది. దీంతో తాత్కాలికంగా పనులు నిలిపివేసినప్పటికీ తిరిగి బుధవారం పనులు ప్రారంభించారు. కోర్టు ఆదేశాలను ధిక్కరించి పనులు చేపడుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ లాభం లేకుండా పోయింది.

దీంతో చెరువు పక్కనే ఉన్న జర్నలిస్ట్ కాలనీ, శ్రీ వేద్రాద్రి నగర్, సైలెంట్ కాలనీ, ఆర్.సి.కాలనీ, పిఎస్ రావు నగర్ తదితర 10 కాలనీల వాసులు నాసిన్ చెరువులో చేపడుతున్న శాశ్వత స్మశాన వాటిక నిర్మాణ పనులను నిలిపివేసి చెరువులు పరిరక్షించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వరుసగా ప్రభుత్వ సెలవులను ఆసరా చేసుకుని స్థానిక నాయకులకు కొందరు దమ్మాయిగూడ నాసిన్ చెరువులో స్మశాన వాటిక నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నారు. హైకోర్టు స్టే ఉన్నప్పటికీ పనులు చేపట్టడం పట్ల పరిసర ప్రాంతాలకు చెందిన కాలనీవా సులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలను ధికరించి నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీల వాసులు కోరుతున్నారు.

## గురుకులం మూడవ అంతస్తునుంచి పడిన విద్యార్థిని

**హైదరాబాద్ పెన్ పవర్:** ములుగు జిల్లా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల గురుకు లం పై నుండి కింద పడిన బాలిక కిందపడింది.గురుకులం మూడవ అంతస్తు నుంచి కోయడ కార్తీక శ్రీ ఒక్కసారిగా కిందపడిగా గురుకుల యాజ మాన్యం ఎవ్వరికి సమాచారం ఇవ్వకుండా ములుగు ఏరియా అస్పత్రికి తరలించారు ఐతే కార్తీక శ్రీ పరిస్థితి విషయంగా ఉండటంతో హుటాహుటిన వరంగల్ ఎంజియం ఆస్పత్రికి తరిలించారు.బాలిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకులంలో ప్రస్తుతం తొమ్మిదవ తరగతి చదువుతుంది. గురుకుల టీచర్స్ మాత్రం అమ్మాయి మానసిక పరిస్థితి బాగోలేదని దానివల్లే ప్రమాదం జరిగినట్టు తెలుపుతు న్నారు.బిల్డింగ్ పై నుంచి అమ్మాయి అదుపు తప్పి పడిందా, ఎవరైనా తోసారా, లేక ఆత్మహత్యకు పాల్పడిందా అనే పలు అనుమానాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు

### గొల్లపల్లి జ్యోతి రావు పూలే పాఠశాలలో

## విద్యార్థులకు అస్వస్థత

**ఆటల తో అస్వస్థకు గురయ్యారన్న సిబ్బంది**

**టెస్టులకు పంపించిన డాక్టర్లు**


గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన ఘటనలో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సంబంధిత నేతలతో కలిసి జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ పాఠశాలలో పరిశీలించిన కొన్ని గంటల్లోనే మరో పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల చెందిన ఐదుగురు విద్యార్థులు అస్వస్థకు గురి కావడంతో అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాఠశాల చెందిన శ్రీజ, రిశీత, శ్రావ్య, భవ్యశ్రీ, అమిత అనే విద్యార్థులు 15 ఆగస్టు కోసం క్రీడా పోటీలలో పాల్గొని అస్వస్థతకు గురయ్యారని పాఠశాల సిబ్బంది చెప్తున్నప్పటికీ తల్లిదండ్రులు మాత్రం ఫుడ్ పాయిజన్ జరగడంతోటే అస్వస్థతకు గురయ్యారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు చెబుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో విచారణ నేపథ్యంలో నమూనాలను టెస్టులకు పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు జరిగిన ఘటనపై ప్రభుత్వ అడ్లురి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## మెడికోల రక్షణకు ప్రత్యేక చట్టాలు తేవాలి.. గాంధీ ఆస్పత్రిలో జుడాలనిరసన



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెడికోల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి అని డిమాండ్ చేస్తూ గాంధీ లో జూనియర్ డాక్టర్లు నిరసన తెలిపారు. కలకత్తాలో మెడికల్ విద్యార్థి మీద జరిగిన దాడికి కారణం అయిన నిందితులను కఠినంగా శిక్షించాలని.. ఘటనపై సీబీఐ ద్వారా వాస్తవాలను వెలికి తీయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజ్ లో రెసిడెంట్ డాక్టర్లకు, జూనియర్ డాక్టర్లకు కనీస వసతులు లేవని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలీస్ సిబ్బందితో రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ వార్డు లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని..మెడికోలకు ప్రత్యేక రక్షణ చట్టం ఉన్నపటికీ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని వాపోయారు. ఎమర్జెన్సీ సేవలు మినహా మిగతా వైద్య సేవలను నిలిపి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వాలు స్పందించే వరకు తమ నిరసన కార్యక్రమాలు ఉంటాయని జూనియర్ డాక్టర్లు తెలిపారు.

## అక్రమ నిర్మాణాలపై బల్దియా అధికారులు కొరడా.. కొనసాగుతున్న కూల్చివేతలు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలోని అక్రమ నిర్మాణాలపై బల్దియా అధికారుల కొరడా ఝులిపిస్తున్నారు. రోడ్డు, ఫుట్ ఫాత్ లపై నిర్మించిన అక్రమ కట్టడాలని కూల్చివేస్తున్నారు. గోశామహల్ నియోజకవర్గం పరిధిలోని బేగం బజార్ లో ఫుట్ పాత్ పై షెడ్ నిర్మించారు. దీంతో స్థానికులకు ఈ విషయాన్ని బల్దియా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్థానికుల ఫిర్యాదుతో అక్రమంగా నిర్మించిన షెడ్ ను క్రేన్ సహాయంతో తొలిగించారు బల్దియా అధికారులు.

గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సిటీతోపాటు %ఎవీణూ% పరిధిలో అక్రమనిర్మాణాలపై దృష్టి సారించారు హైడ్రా అధికారులు..పాతబస్తీలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలను బుధవారం ఆగస్టు 14, 2024 న తొలగించారు. బండ్లగూడలోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించారు హైడ్రా అధికారులు.

# ఆగస్ట్ 15న హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు.. పాస్‌లు ఉన్నవారికే ఈ రూట్లో అనుమతి






**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆగస్ట్ 15న గోల్కండలో జరిగే వేడుకలకు వచ్చేవారు, వెళ్లాల్సిన మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలపై రూట్ మ్యాప్ తయారు చేశారు సిటీ ట్రాఫిక్ పోలీసులు. గోల్కొండ పరిసరాల్లో ప్రయాణించే వారు ఈ ట్రాఫిక్ ఆంక్షలను గమనిస్తే.. తక్కువ సమయంలో వారి గమ్య స్థానాలకు చేరుకోవచ్చు. మంగళవారం ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నాయి.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం రాణిమహల్ లాన్స్ నుంచి గోల్కొండ కోట వరకూ ఉన్న రోడ్డును తాత్కాలికంగా మూసివేశారు. వేడుకలకు హాజరయ్యే ప్రముఖులు, అధికారులకు ఏ గోల్డ్, ఏ పింక్, బీ నీలం పాసులు అందజేశారు. పాసులు ఉన్న వారికే ఆయా రూట్లో అనుమతి ఉంటుంది. సికింద్రాబాద్, బంజారాహిల్స్, మాసబ్ ట్యాంక్, మెహిదీపట్నం వైపు నుంచి గోల్డ్, ఏ పింక్, ఏ నీలం పాసులు ఉన్న వారిని గోల్కొండ కోట వరకు అనుమతి ఉంటుంది.

ఏ గోల్డ్ పాసులున్న వారు వాహనాలను పోర్టు మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై ఫతేదర్వాజా రోడ్డు వైపు పార్కింగ్ చేసుకోవాలి.

ఏ పింక్ పాసులున్న వాహనదారులు కోట ప్రధాన ద్వారం నుంచి 50 మీటర్ల దూరంలో ఉన్న గోల్కొండ బస్టాప్ వద్ద పార్క్ చేయాలి.

బీ పాసులున్న వాహనదారులు గోల్కొండ బస్టాప్ దగ్గర కుడి మలుపు తీసుకొని ఫుట్బాల్ గ్రౌండ్ వద్ద పార్కింగ్ చేయాల్సి ఉంటుంది.

సీ గ్రీన్ పాసులున్న వాహనదారులు గోల్కొండ కోట ప్రధాన ద్వారం నుంచి 500 మీటర్ల దూరంలో ఉన్న ఓసీ/ జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్ వద్ద వాహనాలు పార్కింగ్ చేయాలి.

డి, ఎరుపు పాసులున్న వారికి ప్రియదర్శిని స్కూల్లో పార్కింగ్ సదుపాయం

ఎ, బ్లాక్ పాసులన్న వారు ఫతేదర్వాజా వైపు వెళ్లి హుడా పార్క్ వద్ద పార్కింగ్

షేక్పేట, టోలీచౌకీ నుంచి వచ్చే సాధారణ ప్రజలు వాహనాలను సెవెన్ టూంబ్స్ లోపల పార్కింగ్‌కు అనుమతి

## రైల్వేలో ఉద్యోగాలు... ఆగస్టు 16 నుంచి దరఖాస్తులకు ఆహ్వానం



**హైదరాబాద్ పెన్ పవర్:** రైల్వేలో ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు గుడ్‌న్యూస్. ఉత్తర రైల్వే, ఆర్ఆర్‌సీ (రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్) వేర్వేరు విభాగాల్లో అప్రెంటిస్‌షిప్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశాయి.

వివిధ విభాగాలు, యూనిట్‌లు, వర్క్‌షాప్‌లలో కలిపి మొత్తం 4,096 అప్రెంటీస్ ఖాళీలు ఉన్నాయని వెల్లడించాయి. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌లో తెలిపాయి. కాగా ఈ ఉద్యోగాలకు రాత పరీక్ష ఉండదు. అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. మెరిట్ లిస్ట్‌కు ఎంపికైన వారికి సమాచారం అందిస్తారు. విద్యార్హత విషయానికి వస్తే.. ఐటీఐ లేదా ఎన్‌సీవీటీ సర్టిఫికెట్‌తో 10వ తరగతి ఉత్తీర్ణులైన ఉండాలి. వయోపరిమితి 2024 సెప్టెంబర్ 16 నాటికి 15 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయసు 24 ఏళ్లు మించి ఉండకూదు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, ఓబీసీ అభ్యర్థులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 ఏళ్లు సడలింపు ఉంటుంది. ఆసక్తిగల అభ్యర్థులు ఆర్ఆర్‌సీ, నార్త్ రైల్వే అధికారిక వెబ్‌సైట్ సందర్శించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులు అప్లికేషన్ ఫీజుగా రూ. 100 చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు నుంచి మినహాయింపు ఉంది.

## భాగ్యనగరంలో భారీ వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం.. భారీగా ట్రాఫిక్ జాం



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారింది. హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తోంది. హైదర్? నగర్?, కూకట్? పల్లి, జేఎన్?టీయూ, మూసాపేట, అమీర్? పేట జగద్గిరి గుట్ట తదితర ప్రాంతాల్లో వర్షం పడుతోంది. మోస్తరు వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా నీరు చేరింది. ఆఫీసుల నుంచి ఇంటికి వెళ్లేందుకు ఉద్యోగులు, రోజువారీ పనులకు వెళ్లే ప్రజలు ట్రాఫిక్ లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడడంతో పలు చోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. తెలంగాణ వ్యాప్తంగా 7 రోజుల పాటు ( ఆగస్టు 14నుంచి) వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో వచ్చే నాలుగైదు రోజులు భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెస్తోంది. తెలంగాణని పలు జిల్లాలకు కూడా వర్ష సూచన ఉన్నా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చినుకు జనాల్ని వణికిస్తోంది.

వర్షం పడుతుండటంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య నెలకొంది.వ ర్షం ధాటికి పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వర్షం దంచికొడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించిన నేపథ్యంలో మరో ఏడు రోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.